

# బివిడి ప్రసాదరావు



# పెద్ద కథలు


కథలు క్రమము
మాధీ-నో-మాధవి
హృదియ
నాన్న అని పిలిస్తే
రచయిత
బివిడి ప్రసాదరావు

Copyright © by

**B.V.D. Prasada Rao**

**(prao.bvd@gmail.com)**

All rights reserved.

-(oOo)-

**This eBook**

**published & distributed by**

**Online Book Store**

**Kinige**

**Digital Technologies Pvt. Ltd.**

**www.kinige.com**

***

# రచయిత మాట

పెద్ద ... ఎక్కువ ... చాలా.  ఇది, రచనా ప్రక్రియలో, కథనము  కదలికకు అంట కడితే ... ఆ కదలికను నేర్పుగా కొస వరకు లాగడము ... ఓర్పుగా కడ వరకు చేర్చడము ... ఇట్టి పేర్పులతో పెరిగిన నా కొన్ని రచనలు ... ఇలా,  ఈ నా పెద్ద కథలు ... గా అందిస్తున్నాను. చదవండి ... చదివించండి ...

- బివిడి ప్రసాదరావు

***

## రచయిత గురించి

### పూర్తి పేరు

## బత్తుల వెంకట దుర్గా ప్రసాదరావు

### ప్రదేశము

పార్వతీపురం, విజయనగరము జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, ఇండియా

### రచయిత తెలుగు బ్లాగ్

http://www.bvdprasadarao-pvp.blogspot.com

***

# మాధీ-నో-మాధవి

## (ఆంధ్రప్రభ వార పత్రిక - 26-3-1980)

మాధవి కనిపించింది, చాన్నాళ్లకు. యాదృచ్ఛికంగా అగుపించింది. నే ననుకోలే దెప్పుడు, తిరిగి కనిపిస్తుందని. కనిపించింది. నన్నాశ్చర్య పరచింది. మార్కెట్టులో కనిపించింది. తనే పలకరించింది, బట్టల షాపులో, "సాద్" అని.

వెనుదిరిగాను.

"ఏమిటలా చూస్తున్నావ్. గుర్తు పట్టలేదా. నేను మాధవిని, మాధీని ..."

గతంలోకి చూశాను. అప్పటి మాధవిని ఊహించుకుంటున్నాను. ఇప్పటి మాధవిలో ఆ రూపాన్ని వెతుకుతున్నాను. పోలికలు అగుపిస్తున్నాయి, లీలగా.

పైగా, నన్ను 'ప్రసాద్' అనక, 'సాద్' అని పిలిచే వ్యక్తి, ఒక్క మాధవే.

చిన్నగా నవ్వాను, పలకరింపుగా.

"ఇప్పుడెక్కడ" - మాధవి.

"షాపులో" చెప్పాను.

నవ్వింది మాధవి, మెత్తగా. "ఇంకా ఆ చిలిపితనం పోలేదు. ఈ ఊర్లో ఉన్నావేమిటి" అంది.

"ఇక్కడ, ఈ ఊర్లోనే ఉంటున్నాను. ఉద్యోగరీత్యా ట్రాన్స్ఫర్ ఐ వచ్చాను, నెల క్రితం" చెప్పాను.

అంతలోనే మాధవిని ఎవరో ఆమె పిలుస్తోంది, షాపు బయట నుంచి.

"వస్తా సాద్, మా వాళ్లు వచ్చారు. ఇక్కడ, ఎక్కడ ఉంటున్నావ్"

చెప్పాను అడ్రస్.

"ఉ, ఒక పని చేస్తావా"

"చెప్పు"

"చాలా రోజులుకు కలిశాం, ఈ సాయంకాలం అయిదు తరవాత, ఆరు లోపు బీచ్ కి రా, ప్లీజ్." అని చెప్పి, మాధవి వెళ్లిపోయింది, కౌంటర్ లో బిల్లు చెల్లించి, ఏదో పాకెట్ పట్టుకుని.

బీచ్ చాలా సందడిగా ఉంది.
సముద్రంలో అలలు అలజడి చేస్తున్నాయి. సముద్రంలోకి చూస్తూ కూర్చున్నాను నేను, ఒక పక్కగా, ఇసుక మీద రుమాలు పర్చుకొని.

"హమ్మయ్య, ఇక్కడ ఉన్నావా" అంటూ వచ్చి, నా కెదురుగా కూచుంది మాధవి, అప్పుడే.

నాకు ఒక వేరు శెనగకాయల పొట్లాన్ని అందించింది మాధవి. దాన్నందు కున్నాను, ముభావంగా.

"ఉ, చెప్పు నీ విషయాలు" అడిగింది మాధవి.

తల ఎత్తి ఆమె వంక చూశాను. మెరుస్తూన్న ఆమె కళ్లు నన్నెంతగానో ఆకర్షించాయి. ఆమె ముంగురులు గాలికి చెల్లాచెదురుగా కదలాడు తున్నాయి. వాటిని సరిచేసే ప్రయత్నం చెయ్యడం లేదు మాధవి. తన చేతిలోని పొట్లాం లోంచి కాయలు తీసి, తింటుంది.

నేను ఆమెనే చూస్తున్నాను.

తల తిప్పి, నన్ను చూసి, "ఏమిటి అలా చూస్తున్నావ్" అడిగింది మాధవి, విస్మయంగా.

"బాగా మారిపోయావ్" ఆశ్చర్యంతో చెప్పాను నేను.

"అంటే"

"ఒళ్లు వచ్చింది"

మాధవి చిన్నగా నవ్వింది.

"నీలో ఇది వరకటి హుందాతనం లేదు. ఏదో చిలిపితనం, దానికి జతగా ..."

"బస్, బస్ ... ఆగాగు. కథ లింకా వ్రాస్తున్నావా" అడ్డు పడింది మాధవి, గమ్మున.

"ఏదో వ్రాస్తున్నాను. కొన్ని పడుతున్నాయి. కొన్ని తిరిగి వస్తున్నాయి" చెప్పాను.

చిన్నగా నవ్వేసి, "మీ చెల్లి, ఆరతి ఎక్కడుంది" అడిగింది మాధవి, వెంటనే.

"తనకు పెళ్లయి పోయింది. కాకినాడలో ఉంటుంది" చెప్పాను.

"బావగారేం చేస్తున్నారు"

చెప్పాను.

"పిల్లలా తనకు"

"ఉ, ఇద్దరు. బాబు, పాప"

కొంతసేపు మౌనం.

"తిను. ఈ కాయలంటే నీకు భలే ఇష్టంగా. అందుకే వస్తూ, దార్లో కొన్నా. తిను"

పొట్లాన్ని విప్పాను. కాయలును ఒక్కొక్కటిగా తింటున్నాను, తొక్కలును ఒల్చుకుంటూ.

మాధవి కూడా తింటోంది.

"నీ సంగతులు చెప్పు. పిల్లలా" అడిగింది మాధవి.

"ఒకడు, సాయికార్తీక్"

మాధవి మౌనంగా నన్ను కొద్దిసేపు చూస్తూ ఉండిపోయింది.

"నీ గురించి ..."

నాకు అడ్డు పడి, "సాద్, నీ శ్రీమతిని పరిచయం చెయ్యవా" మాధవి అడిగింది, అప్పుడే.

నేను జేబులోంచి పర్సు తీశాను. దానిని తెరచి, ఆమె వంక తిప్పాను. "ఈమే నా భార్య, పేరు లక్ష్మి" అని చెప్పాను.

"ఫోటో చూపుతున్నావ్ ఏమిటి, ఇంటికి తీసుకు వెళ్లవా" అడిగింది మాధవి.

"కుదరదు" అన్నాను.

త్రుళ్లిపడింది మాధవి, "ఏం" అంది.

"లక్ష్మి, పురిటికని కన్నవారింటికి వెళ్లింది, నేనొక్కడినే ఉంటున్నా" చెప్పాను చిన్నగా నవ్వుతూ.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Na+Pedda+Kathalu**

* * *